www.namasthetelangaana.com/districts/adb/

శుక్రవారం 26 | ఆగస్టు 2016 | పేజీలు 16

# నమస్తే తెలంగాణ

## ఆదిలాబాద్

గరిష్ఠం 33°C
కనిష్ఠం 23°C

facebook.com/ntadilabad




తోలుబొమ్మలతో ప్రదర్శన ఇస్తున్న బృందం సభ్యులు

## మూఢనమ్మకాలు వీడాలి

**జైనూర్:** గిరిజనులు ఆరోగ్యపరంగా నమ్మే మూఢనమ్మకాలు వీడాలని స్ఫూర్తి కళాజాత బృందం సభ్యురాలు పద్మిని పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో తోలుబొమ్మల ప్రదర్శనల ద్వారా ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జ్వరాలు వస్తే తంత్రాలు, మంత్రాలు వీడి చికిత్సకోసం వైద్యశాలలను ఆశ్రయించాలన్నారు. మండల కేంద్రంలోని వారాంతపుసంతతో పాటు రాసిమెట్ట గ్రామం, జైనూర్, రాసిమెట్ట ఆశ్రమ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏటీడబ్ల్యూవో భాస్కర్, వైద్యసిబ్బంది విజయ్, బృందం సభ్యులు భీంరావ్, ప్రకాష్, గ జానంద్ తదితరులు పాల్గొన్నారు.